## బస్తీల్లోని సమస్యలను పరిష్కరించే బాధ్యత నాదే: మంత్రి తలసాని



రాంగోపాల్‌పేట డివిజన్ విక్టోరియా గంజ్‌లో ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి తలసాని

బేగంపేట అక్టోబరు 8,ప్రభాతవార్త : సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లలోని ప్రతి బస్తీలోని అన్ని సమస్యలు పరిష్కరించే బాధ్యత తనదేనని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం రాంగోపాల్‌పేట డివిజన్ విక్టోరియా గంజ్ లో పర్యటించి సమస్యలను అడిగి తెల్సుకున్నారు. బస్తీలోని రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, రోడ్డుమధ్యలో ఉన్న ఇనుప స్తంభాలను అడ్డు లేకుండా పక్కన ఏర్పాటు చేయాలని స్థానికులు మంత్రిని కోరారు. వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. బస్తీలోని పలువురు తమ ఇండ్ల పట్టాలు బ్యాంకులలో ఉన్నాయని, వాటిని ఇప్పించాలని కోరగా గత ప్రభుత్వాలు ఇండ్ల నిర్మాణం కోసం 30శాతం సబ్సిడీ ఇవ్వగా ఇంటి నిర్మాణం కోసం బ్యాంకులలో ఇంటి పట్టాలను తనఖా పెట్టి రుణాలు తీసుకోవడం జరిగిందని తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆ రుణాలన్నింటినీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మాఫీ చేసారని, వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు అత్తెల్లి అరుణా గౌడ్, అత్తెల్లి మల్లిఖార్జున్ గౌడ్, ఈఈ సుదర్శన్, వాటర్‌వర్క్స్ సీజీఎమ్ ప్రభు, డీజీఎం శశాంక్, శానిటేషన్ డీఈ శ్రీనివాస్, ఎలక్ట్రికల్ ఏడీఈ దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాంవిలాస్ పాశ్వాన్ పేదలు, దళితులకు చేసిన సేవలు మరువలేనివి



పాశ్వాన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఇనుగాల భీమారావు

సైఫాబాద్, అక్టోబరు 8 ప్రభాతవార్త: దళితులు, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం లోక్ జనశక్తి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, కేంద్ర మాజీ మంత్రి రాంవిలాస్ పాశ్వాన్ విశేషమైన సేవలు అందించారని లోక్ జనశక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్య క్షుడు ఇనుగాల భీమారావు కొనియాడారు. పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్ లో జరిగిన పాశ్వాన్ వర్ధంతి సభలో ఆయన ప్రసంగించారు. నాలుగున్నర దశాబ్దాలుగా దేశ రాజకీయాల్లో పాల్గొన్న పాశ్వాన్ కేంద్ర ప్రభుత్వంలో ప్రదాన పాత్రను పోషించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముఖ్యంగా దళితుల అభివృద్ధికి ఆనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చారని, ఆయన కేంద్రంలో చేపట్టిన మంత్రి పదవులకు వన్నె తీసుకువచ్చారని చెప్పారు. అంతకు ముందు ఆయన పాశ్వాన్ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్రంలో లోక్ జనశక్తి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారని, ఇం దుకు కేంద్ర కమిటి నిర్ణయిం తీసుకుంటుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు పెండ్యాల నర్సింహారావు, అభిరామ్, మేడిశెట్టి వెంకటేశ్వర్‌రావు, మేకల విజయలక్ష్మి, కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర వెటర్నరీ కెమిస్ట్ డ్రగిస్ట్స్ వెల్ఫేర్
## అసోసియేషన్ నూతన కార్యవర్గ ఏకగ్రీవం



ఏకగ్రీవంగా ఎన్నికైన సంఘం కార్యవర్గ సభ్యులు

నాంపల్లి, అక్టోబరు 8 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర వెటర్నరీ కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నూతన కార్యవర్గం ఎంపిక జరుగగా ఉమ్మడి జిల్లాలైన హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నూతన కార్యవర్గం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలాంచర్ల సొడయ్య యాదవ్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. అధ్యక్షుడుగా అరూరు కిషోర్‌కుమార్, కార్యదర్శిగా జి.రవీందర్‌రెడ్డి, కోశాధికారిగా కె.రాఘవేందర్, గౌరవాధ్యక్షుడుగా పి.వరప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎం.వెంకటేశ్వరరావులు ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఔషధ తనిఖీ అధికారుల సంఘం జాతీయ అధ్యక్షుడు గుండమిది కోటేశ్వరరావు, విశిష్ట అతిథిగా మాజీ అడిషనల్ ఎస్పీ కె.కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపి ఎపిపి అథారిటీ తనిఖీలను ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై విశదీకరించి త్వరలో జరుగబోయే తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల విధివిధానాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుండి 70మంది కెమిస్ట్‌లు, ఫార్మాసిస్టులు పాల్గొన్నారు.

## ట్రైబల్ డిక్లరేషన్‌ను ప్రతి రాజకీయ పార్టీ వారి మేనిఫెస్టోలో పెట్టాలి

### గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్



అభివాదం చేస్తున్న బీఎస్‌పీ అధ్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, శరత్‌నాయక్ ఇతర నేతలు

తార్నాక, అక్టోబర్ 8 ప్రభాతవార్త: ట్రైబల్ డిక్లరేషన్‌ను ప్రతి రాజకీయ పార్టీ వారి మేనిఫెస్టోలో పెట్టాలని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ డిమాండ్ చేశారు. గిరిజన శక్తి ఆధ్వర్యంలో ఒయూలో ఆదివారం ట్రైబల్ డిక్లరేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిఆథులుగా బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్, ఐటీఓ ప్రకాష్ రాథోడ్, ఒ.యూ ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొ.మంగునాయక్, రామచంద్రనాయక్, ప్రొ.రాజు పడియం, తెగ కార్యదర్శి సురేష్, బీఎస్‌పీ రాష్ట్ర కోఆర్డినేటర్ డా. వెంకటేష్ చౌహాన్ తధితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గిరిజన శక్తి పొందు పరిచిన ట్రైబల్ డిక్లరేషన్‌లో చేర్చిన 34 అంశాలను మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. అన్ని రాజకీయ పార్టీలు జనరల్ నియోజక వర్గాల్లో 10 ఎమ్మెల్యే సీట్లను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్బునాయక్, రాజు నాయక్, విజయ్‌నాయక్, సిద్దార్థ నాయక్, డా.రాజారాం నాయక్, రమేష్ రాథోడ్, పాండు, హనుమంతు నాయక్, నరేష్ నాయక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో 10 లక్షలు స్వాధీనం చేసుకున్న అప్జల్‌గంజ్ పోలీసులు

అప్జల్‌గంజ్, అక్టోబర్ 8ప్రభాతవార్త: గుట్టు చప్పుడుగా వాహనంలో డబ్బులు తీసుకువెళ్తున్న ఒవ్యక్తి నుంచి అప్జల్‌గంజ్ పోలీసులు 10లక్షల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌ఐ సూర్యనారాయణ కథనం ప్రకారం.. అప్జల్‌గంజ్ స్టేట్ లైబ్రరీ వద్ద నగర పోలీసు కమీషనర్ సి.వి ఆనంద్ ఆదేశాల మేరకు సుల్తాన్‌బజార్ ఎసిపి బాలగంగిరెడ్డి ఆధ్వర్యంలో అప్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ సంతోషం నేతృత్వంలో ఎస్‌ఐ సూర్యప్రకాష్ తన పోలీసు బృందంతో వాహనాలను తనిఖీలు చేస్తున్నారు. అంతలోనే వాహనాన్ని విజయ్‌కుమార్ భయంతో ముందు తీశాడు. వెంటనే అనుమానం వచ్చిన పోలీసులు వాహనాన్ని తనిఖీ చేయగా ప్లాస్టిక్ కవర్‌లో పదిలక్షల రూపాయలు ఉన్నాయి. పదిలక్షల రూపాయలకు సంబంధించిన రశీదులు చూపించాలని కోరగా అందుకు విజయ్‌కుమార్ తడాబడ్డాడు. వెంటనే అతని వద్ద పదిలక్షల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. ఈకేసును అప్జల్‌గంజ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### కాంగ్రెస్‌కు ప్రజలలో ఆదరణ పెరుగుతుంది

బేగంపేట అక్టోబరు 8,ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో ఆదరణ రోజు రోజుకు పెరుగుతుందని, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరుతుండటమే ఇందుకు నిదర్శనమని తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ అన్నారు. ఆదివారం రాంగోపాల్‌పేట డివిజన్‌కు చెందిన పలువురు యువతులు, యువకులు బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన అబ్దుల్ కరీం ఆధ్వర్యంలో కోట నీలిమ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.


**IN THE COURT OF HON'BLE I JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT : SECUNDERABAD. O.S.NO. 402 OF 2021**

Between :
State Bank of India,SME Centre, Pantry Circle, Secunderabad, Represented by its Chief Manager.
....Plaintiff
AND
Light Bugs Media ,Represented by its Proprietor Shaik Magbul Basha.
......Defendant
To
Light Bugs Media , Represen ted by its Proprietor Shaik Magbul Basha S/o.Shaik Sadak Vali Aged Major Occ: Business H.No.314, Kalyani Apartments 1 st floor, Road No.79, Jubilee Hills, Hydera bad – 033.
Please take notice that the above named Plaintiff filed suit against you for recovery of money. The Hon'ble Court posted the above case on **6-11-2013 at 10.30 a.m.** for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.
( BY ORDER OF THE COURT)
**D.VIJENDRA KISHORE**
**T.RADHA KRISHNA,**
ADVOCATES
H.No.12-11-1557/3, Boudha Nagar, Main Road, Secunderabad-061.

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, AT: RED HILLS, HYDERABAD**
**A.B.R.C.F No: 229 OF 2023**
BETWEEN:
M/s.Shriram Chits (India) Private Limited., Chikkadpally Branch, Rep by it's: Foreman/Senior Manager cum GPA Holder
.....DISPUTANT
AND
1. Mr.B.Sudhakar Raju,S/o. B.Krishnam Raju,Aged about 53 Years,R/o.H.No:2-229, Plot No: 32/27,SardarPatel Nagar, Nizampet XRoads,Katpally,Ranga Reddy District, PIN: 500072,Occ:Rental Income.
2. Mr.B.Venugopal Raju,S/o.late. B.Krisham Raju,Aged about 56 Years,R/o.Flat. No: 004,A Block, Satellite Town Ship,Jeedimetla Village,Ranga Reddy District, PIN: 500055,Occ:Sri Sai Transport Services.
.....OPPONENTS
Please take notice that the above dispute is filed against you for recovery of **Rs.1,69,668-00** (One lakh sixty-nine thousand six hundred and sixty eight only) and the same is posted to Date: **20-10-2023** for your appearance before the office of Deputy Registrar of Chits/ Arbitrator, No:11-05-338, Near Niloufer Hospital,RED HILLS, HYDERABAD- 500004 at 11-00 A.M. if you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator, No: 11-05-338, Near Niloufer Hospital, RED HILLS, HYDERABAD-500 04, on that day the case will be disposed on its merits as exparte.
**(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)**
**S. RAVIKANTH**
Advocate
M/s.Shriram Chits INDIA (P) Ltd. Chikkadpally Hyderabad.


## డ్రైనేజ్ పైప్‌లైన్ పనులకు శంఖు స్థాపన



తిరుమలగిరి జయలక్ష్మి గార్డెన్‌లో భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న శ్రీరామానంద గురుజీ

బేగంపేట అక్టోబరు 8,ప్రభాతవార్త : ఓల్డ్‌బోయిన్ పల్లి 119డివిజన్ మల్లిఖార్జున్ నగర్ కాలనీలోని వాటర్ వర్క్స్ ఆఫీసు వద్ద ఆదివారం 30లక్షల రూపాయలతో డ్రైనేజీ పైప్ లైన్ పనులకు కార్పోరేటర్ ముద్దం నర్సింహయాదవ్ శంఖు స్థాపన చేసారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ ముద్దం నర్సింహయాదవ్ మాట్లాడుతూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో డివిజన్‌లో అన్ని రకాలైన అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కర్రె జంగయ్య, జనరల్ సెక్రటరీ మేకల హరినాథ్, ఖదీర్, కృష్ణారెడ్డి, మట్టి శ్రీనివాస్, బుర్రి యాదగిరి, జాంగీర్, సోఫీ, అశోక్‌చారి, జెకె కుమార్, శ్రీనివాసరెడ్డి, సంపత్, వీరేష్, కేశవ్, ఇర్ఫాన్, ఇస్మాయిల్, సత్యనారాయణ, గణేష్ పాల్గొన్నారు.

## ప్రపంచంలో ఏదీ శాశ్వతం కాదు

### శ్రీరామానంద గురుజీ



కంటోన్మెంట్, అక్టోబర్ 8 ప్రభాతవార్త: ప్రపంచంలో ఏది శాశ్వతం కాదని, భగవంతుడే శాశ్వతమని శ్రీరామానంద గురుజీ తెలిపారు. ఆదివారం 7వ వార్డు తిరుమలగిరిలోని జయ లక్ష్మి గార్డెన్‌లో అధ్యాత్మిక జ్ఞానం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొని గురుజీని అనుసరిస్తూ మెడిటేషన్ చేశారు. హోం మంత్రంతో మెడిటేషన్ చైయడం వల్ల ఆరోగ్యం భాగాఉండి మనస్సు ఆనందంగా ఉంటుందని గురుజీ తెలిపారు.

## నిఘా పటిష్టం చేయడానికి సిసి కెమెరాలు దోహద పడతాయి



సమావేశంలో మాట్లాడుతున్న సిఐ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ స్వాతి అమరేందర్‌రెడ్డి తదితరులు

తుర్కయాంజాల్, అక్టోబర్ 8, ప్రభాతవార్త : కాలనీలలో నిఘా పటిష్టం చేయడానికి సిసి కెమెరాలు దోహద పడతాయని హాయత్‌నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు చెప్పారు. వంద మందితో ఒక సిసి కెమెరా సమానమన్నారు. ఆదివారం మునగనూరులోని వెంకటాద్రి వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీలో సిసి కెమెరాల ప్రారంభోత్సవం స్థానిక కౌన్సిలర్ స్వాతి అమరేందర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సమావేశంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్ స్వాతి అమరేందర్‌రెడ్డి, ఎస్‌ఐ సురేష్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వెంకటాద్రి కాలనీ అభివృద్ధి దిశగా ముందుకెళ్తుందన్నారు. మిగతా మిగతా కాలనీలు కూడా వెంకటాద్రి కాలనీని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. కౌన్సిలర్ స్వాతి అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ సిసి కెమెరాలు భద్రతకు ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు. సిసి కెమెరాలు నిఘాకు సంబంధించి ఎంత పాత్ర పోషిస్తాయో.. మానవ ప్రయత్నము కూడా అవసరమని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిటీసీ నక్క రమేష్‌గౌడ్, 15వ వార్డు బిఆర్‌ఎస్ అధ్యక్షుడు దోమలపల్లి శివకుమార్, వెంకటేష్, కాలనీ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

### గిరిజన అభ్యున్నతి కోసం బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉంది

#### చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ నారగుడెం మల్లారెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబరు 8 ప్రభాతవార్త : గిరిజన సంక్షేమం కోసం కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ నారగుడెం మల్లారెడ్డి అన్నారు. గిరిజన విశ్వ విద్యాలయం, పసుపు బోర్డు, కృష్ణా నీళ్ల ట్రిబ్యునల్ ఏర్పాటు చేయటంతో పాటు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన సందర్భంగా ఆదివారం అత్తాపూర్ పిల్లర్ నెంబరు 162 వద్ద అత్తాపూర్ డివిజన్ గిరిజన మోర్చ అధ్యక్షులు శంకర్ చౌహాన్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చిత్ర పటానికి పాలాభిషేకం జరిగింది.

## వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబరు 8 ప్రభాతవార్త : వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. కాటేదన్‌లోని జయదేవ్ ఆసుపత్రిలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలు వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగం కలుగుతుందని తెలిపారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు ఆయన నిర్వాహకులను అభినందించారు. డాక్టర్లు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ప్రేమ్ గౌడ్, యూత్ అధ్యక్షులు రఘు యాదవ్, డివిజన్ నాయకులు సరికొండ వెంకటేష్‌తో పాటు జయదేవ్ ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

### బీజేపీ రాష్ట్ర ఉపకోశాధ్యక్షులుగా డాక్టర్ ఓ.శ్రీనివాస్‌రెడ్డి

ధర్నాచౌక్, అక్టోబర్ 8, ప్రభాతవార్త: బీజేపీ రాష్ట్ర ఉపకోశాధ్యక్షులుగా బీజేపీ సీనియర్ నేత డాక్టర్ ఓ.శ్రీనివాస్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆయనకు నియామకపత్రం అందచేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ పటిష్టత కోసం అంకితభావంతో పనిచేస్తున్న తనను అధిష్టానం గుర్తించి, రాష్ట్ర ఉపకోశాధ్యక్షులుగా నియమించినందుకు ధన్యవాదములు తెలిపారు. పార్టీ తనపై నమ్మకంతో తనపై పెట్టిన బాధ్యతను నిస్వార్థంగా అంకితభావంతో నిర్వర్తిస్తానని, పార్టీ పటిష్టత మరింత పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## 16న కలెక్టరేట్ల ముందు బూట్‌పాలిష్‌తో నిరసన



అభివాదం చేస్తున్న శ్రీనివాస్, ఇమాన్యుయేల్

హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త: చర్మకార వృత్తిని నిర్వహించే కార్మికుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని తెలంగాణ చర్మకారుల, లేదర్ పరిశ్రమల భూములు పరిరక్షణ కమిటీ నూతన అధ్యక్షుడు కూసపాటి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటీ గౌరవ అధ్యక్షులు చింతస్వామి, ఇమాన్యుయేల్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కూసపాటి శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలిగా ఇ.లత, ప్రధాన కార్యదర్శిగా జి.కుమార్‌లతోపాటు కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ చెప్పు, డప్పు కార్మికులకు ప్రభుత్వం 4వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చర్మకార కార్మికులు సమస్యలు పరిష్కరింకపోతే ప్రతి జిల్లా కలెక్టరేట్ ముందు ఈనెల 16న బూట్ పాలిష్ చేస్తూ నిరసన తెలుపుతామని అన్నారు. ఈకార్యక్రమంలో ఆయనతోపాటు పలు జిల్లాలనుంచి వచ్చిన సభ్యులు పాల్గొన్నారు.

### ఆర్వీమహేందర్‌కుమార్‌కు గోషామహల్ బిఆర్‌ఎస్ టిక్కెట్ ఇవ్వాలి

#### మున్నూరుకాపు సంఘం తీర్మానం

గోషామహల్, అక్టోబర్ 8ప్రభాతవార్త: త్వరలో జరుగబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గోషామహల్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ టిక్కెట్ ఉద్యమనేత, బిఆర్‌ఎస్ నాయకులు ఆర్వీమహేందర్‌కుమార్ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం తీర్మానం చేశారు. ఆదివారం నగరంలో గ్రేటర్ హైదరాబాద్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఆర్వీమహేందర్‌కుమార్ అధ్యక్షతన మున్నూరు కాపు సంఘం సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య మాట్లాడుతూ తెలంగాణ మలి దశ ఉద్యమం 2001నుంచి ఆర్వీమహేందర్‌కుమార్ ఉద్యమకారుడిగా కెసిఆర్ సారథ్యంలో కొనసాగుతున్నట్లు తెలిపారు. దాదాపు 20 ఏళ్ల నుంచి ఉద్యమకారుడిగా నుంచి టిఆర్‌ఎస్ నుంచి బిఆర్‌ఎస్ వరకు పార్టీని నమ్ముకుని బిఆర్‌ఎస్‌లో ఉంటున్నట్లు తెలిపారు. ఎలాంటి పదవులు ఆశించకుండా ఆర్వీమహేందర్‌కుమార్‌కు గోషామహల్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వాలని ఏక తీర్మానం చేశారు. గోషామహల్ నియోజకవర్గం టిక్కెట్ ఇస్తే గెలుపించుకుం టామన్నారు. ఈ సమావేశం లో తెలంగాణ మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి వైద్యం వెంకటేశ్వర్లు, కార్యానిర్వాహక కార్యదర్శి కోలా నాగేశ్వరరావు, తేళ్ల హరికృష్ణ, వర్కింగ్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామారావు, కె.వి.ఆర్, బొరిగంరాజారాం తదితరుల పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ప్రైవేట్ ఉద్యోగి మృతి

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబరు 8 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో ఓ ప్రైవేట్ ఉద్యోగి మృతి చెందిన సంఘటన ఆదివారం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కర్ణాటక ప్రాంతానికి చెందిన ఆకాష్ (32) ప్రైవేట్ ఉద్యోగి. కాగా ఆదివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఆకాష్ కెటిఎం వాహనంపై శంషాబాద్ నుంచి మెహిదీపట్నం వెళుతున్నాడు. ఫిల్లర్ నెంబరు 323 వద్ద అతి వేగంగా వెళుతున్న ఆకాష్ కెటిఎం వాహనం డివైడర్‌ను ఢీ కొట్టింది. ఈ సంఘటనలో తీవ్ర గాయాల పాలైన ఆకాష్ సంఘటన స్థలంలోనే మృతి చెందాడు, సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన ఆకాష్ మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. ఈ కేసును రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తాం

### ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



ఎమ్మెల్యేకు స్థానిక సమస్యలపై వినతి పత్రం అందచేస్తున్న ముషీరాబాద్ ప్రజలు

ధర్నాచౌక్, అక్టోబర్ 8, ప్రభాతవార్త: ముషీరాబాద్ డివిజన్‌లోని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ హామీ ఇచ్చారు. ఆదివారం ఆయన ముషీరాబాద్ డివిజన్ లోని బాపూజీనగర్, వైఎస్‌ఆర్ పార్క్ బస్తీలలో ఇంటింటికి తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్తీలలో డ్రైనేజి, మంచినీరు, రోడ్ల సమస్యలు ఉన్నాయని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందచేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే త్వరలో అన్ని సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యువనేత ముఠా జైసింహా, డివిజన్ కార్యదర్శి ఆకుల అరుణ్‌కుమార్, నాయకులు శ్రీధర్‌రెడ్డి, అశోక్, టెంట్ హౌస్ శ్రీను, శివ ముదిరాజ్, సదా ముదిరాజ్, సుధా కర్‌గుప్తా, దీన్ దయాళ్‌రెడ్డి, ముచ్చకుర్తి ప్రభాకర్, వాటర్‌వర్క్స్, జీహెచ్‌ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా నివాళి



రాజేష్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, భారస హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ దివంగత ముప్పా రాజేష్‌కు ఘన నివాళి అర్పించారు. ఆదివారం ఫిల్మ్‌నగర్ క్లబ్‌లో ముప్పా రాజేష్ సంస్మరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

### పేద ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి : దీపిక, సుస్మిత

కంటోన్మెంట్, అక్టోబర్ 8 ప్రభాతవార్త: మురికివాడల్లో నివాసం ఉంటున్న పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు, డాక్టర్లు ముందుకు రావాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, రిటైర్డ్ మెడికల్ జాయింట్ కమిషనర్ డాక్టర్ కేశయ్యలు పిలుపునిచ్చారు. బిజెపి సీనియర్ నాయకురాలు డాక్టర్ సుస్మిత శంకర్ రావ్ ఆధ్వర్యంలో ఆదివారం కంటోన్మెంట్ నియోజకవర్గంలోని రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ సెల్ అసెంబ్లీ కన్వీనర్ చిన్న వీరయ్య, బిజెపి నాయకులు వీర వర్ధన్ గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, గోనె సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.


**వార్త VAARTHA CLASSIFIEDS — CLASSIFIEDS — వార్త VAARTHA CLASSIFIEDS**

**LOSS OF DOCUMENT**
★ **I, SHAIK MUNEER AHMED, S/o. LATE. SHAIK KASIM,** R/o. 17-8-419/3, Bagh E Jahanara, Yakutpura, Hyd, T.S. I Lost my Original Property documents Bearing No.17351/2006, dt: 30.12.2006, Registered at SRO Chevella, Survey Nos. 66/A, 67/A, 66/Part, 67/Part, 66/E/1, 67/E/1, 66/AA, 67/AA, 67/UU & 67/R, Situated at Resortomes, Najeeb Nagar Village, Moinababd, While I am travelling from Above Said Address to Madannapet, Hyd on **25.09.20223,** If any body Found Pls Contact Above Addess.

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


## రోడ్డు సమస్య పరిష్కారం ఆనందంగా ఉంది: కిషన్‌రెడ్డి



కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని సన్మానిస్తున్న మాజీ మేయర్ బండకార్తిక చంద్రారెడ్డి తదితరులు

తార్నాక, అక్టోబర్ 8 ప్రభాతవార్త: సుమారు 25 సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న లాలాపేట్, సత్యనగర్ అప్రోచ్ రోడ్ సమస్య తీర్చిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ఆదివారం లాలాపేట్‌లో ఘన సన్మానం నిర్వహించారు. రోడ్డు పూర్తి కావడంతో సత్యనగర్, ఇందిరా నగర్, శ్రీపురి కాలనీ, లక్ష్మినగర్, చంద్రబాబునాయుడు నగర్ కాలనీ వాసులు, బిజేపీపీ నాయకులు అభినందన సభను ఏర్పాటు చేసి కిషన్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు సమస్య పరిష్కారం కావడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న 30 శాతం జనాభా నగరంలోనే ఉందని ప్రజా సమస్యలను తీర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమౌతుందన్నారు. నగరంలో సుమారు 10లక్షల మంది డబుల్ బెడ్‌రూం ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకుంటే కేవలం వందల ఇండ్లు మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. ఎంతో మంది ఉపాదిలేక ఇబ్బందులు పడుతుందటే దళిత బంధు అధికార పార్టీ కార్యకర్తలకు మాత్రమే వస్తున్నాయన్నారు. ఏండ్ల తరబడి రేషన్ కార్డులు లేవన్నారు. కేంద్రం సికింద్రాబాద్, నాంపల్లి రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తుందని చెప్పారు. నగరంలో మూడు రైల్వే టెర్మినల్ ఉన్నాయని ఆదనంగా చర్లపల్లిలో మర్ టెర్మినల్‌ను నిర్మాణం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూములను వేలం వేసి అమ్ముతుంది కానీ రైల్వే సహా ఇతర అభివృద్ధి ప్రాజెక్టుల కోసం భూమిని అడిగితే ఇవ్వడంలేదని ఆరోపించారు. అనంతరం మాజీ మేయర్ బండకార్తిక రెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గంలో ఎన్నో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను కిషన్ రెడ్డి పరిష్కరించారని కొనియాడారు. నియోజక వర్గంపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ గౌడ్, ఆదం విజయ్ కుమార్, మేకల సారంగపాణి, కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, సతీష్ గౌడ్, శారద మల్లేష్, ప్రభుగుప్తా, హరి, ప్రకాష్ గౌడ్, రాముబర్మ, సుక్క గణేష్ ముదిరాజ్, వెంకటేష్ గౌడ్, ఉపేందర్ యాదవ్, బిక్షపతి, వీరన్న, అనిత, సత్యవతి, అనుషతో పాటు పలువురు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE XI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: SECUNDERABAD O.S.NO.880 OF 2023**
Between:
MB Kumar and 4 Others
...Plaintiffs
AND
The Tahasidhar/MRO & anothers
...Defendants
To
Deft No.2: All Concerned
The Plaintiff filed the above Siut to declare them as the Legal Heirs of Late. Mrs. Radhadevi Madhogaria R/o Secunderabad. The Suit is now posted to **06/11/2023** for the appearance of the all Concerned for any objections for the same at **10.30 AM.** Please take Notice that if none appear in the above suit on the said date, the same will be decided exparte against you.
//By Order of the Court//
**Sd/- SANJAY CHILAKAMARAI**
Advocate
(TS/292/1991)
No.15, II Floor, Srinath Commercial Complex, S.D.Road, Secunderabad-03.
**Mobile No: 9848012870**

**IN THE COURT OF THE XI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: SECUNDERABAD O.S.NO.881 OF 2023**
Between:
Smt. S.Padma and 3 Others
...Plaintiffs
AND
The Tahasidhar/MRO & anothers
...Defendants
To
Deft No.2: All Concerned
The Plaintiff filed the above Siut to declare them as the Legal Heirs of Late. P.Chakradhar Rao, R/o Secunderabad. The Suit is now posted to **06/11/2023** for the appearance of the all Concerned for any objections for the same at **10.30 AM.** Please take Notice that if none appear in the above suit on the said date, the same will be decided exparte against you.
//By Order of the Court//
**Sd/- SANJAY CHILAKAMARAI**
Advocate
(TS/292/1991)
No.15, II Floor, Srinath Commercial Complex, S.D.Road, Secunderabad-03.
**Mobile No: 9848012870**

# ఎమ్మెల్యేల టిక్కెట్ల గొడవతో పోలీస్ అధికారుల బదిలీలు..!

## ప్రభుత్వ తీరుపై విమర్శలు : మరికొందరిపై బదిలీ వేటు ?

**ఉప్పల్, అక్టోబరు 8 ప్రభాతవార్త :** మొన్న మల్కాజిగిరి, నిన్న నాచారం, నేడు ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ వరుస బదిలీలపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. మల్కాజిగిరి, ఉప్పల్ ఎమ్మెల్యేల టిక్కెట్ల గోల పోలీసు అధికారులకు మెడకు చుట్టుకుంటుంది. మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు బిఆర్ఎస్ పార్టీపై తిరుగుబాటు చేయడం, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డికి టిక్కెట్ నిరాకరించడంతో ఆయా ఎమ్మెల్యే పరిధిలో ఉన్న పోలీసు అధికారులను వరుసగా బదిలీ చేస్తున్నారు. ఇదేక్రమంలో కొద్దిరోజుల క్రితం మల్కాజిగిరి ఎసిపి నరేష్‌రెడ్డిని అకస్మిక బదిలీచేసి ఆయన స్థానంలో కొత్త ఎసిపిగా ఆకుల శ్రీనివాస్‌ను నియమించారు. అదేవిధంగా మల్కాజిగిరి ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న రవికుమార్‌ను బదిలీచేసి కొత్తగా ప్రవీణ్‌రెడ్డిని నియమించారు. 2 రోజుల క్రితం నాచారం సిఐని బదిలీ చేసి ఆయన స్థానంలో ప్రభాకర్‌రెడ్డిని నియమించారు. ఆదివారం ఉప్పల్ సిఐ గోవిందరెడ్డిని బదిలీచేసి కొత్త సిఐగా శ్రవణ్ కుమార్‌ను నియమించారు. రాజకీయ పార్టీల నేతల ఒత్తిడితో పోలీసులు అధికారులపై బదిలీచేయడంపై పలువురు విమర్శలు చేస్తున్నారు. పోలీసు అధికారులను రాజకీయ క్రీడలో పావులుగా వాడుకుంటున్నారనే విమర్శలున్నాయి. అధిష్ఠానం ఆదేశాలు దిక్కరించిన ఎమ్మెల్యేల పరిధిలోని అన్ని విభాగాల అధికారులపై బిఆర్ఎస్ పార్టీ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. పార్టీకి అనువుగా లేని వారిని బదిలీ చేయడంతోపాటు, తమను అనువుగా ఉండే అధికారులకు పోస్టింగ్‌లు ఇస్తున్నట్లు పిర్యాదులున్నాయి. మల్కాజిగిరి, నాచారం, ఉప్పల్ పరిధిలో కొద్ది రోజులుగా ఎటువంటి వివాదాలు లేకుండా సేవలు అందించిన ఇన్‌స్పెక్టర్లను ఎన్నికల కోడ్ వస్తుందనే కారణంగా అకస్మికంగా బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల కోడ్ రాక ముందే ఇంకా కొందరు అధికారులను బదిలీ చేసే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. పోలీసులతోపాటు, జిహెచ్ఎంసి, జలమండలి తదితర విభాగాల అధికారులను కూడా మార్చే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. గతంలో ఎమ్మెల్యేల సిఫార్స్‌తోనే వీరికి పోస్టింగ్ ఇచ్చారని, వారికి టిక్కెట్ రాకపోవడంతో బదిలీ వేసినట్లు కొందరు పేర్కొంటున్నారు.

**ఉప్పల్ సిఐ ఆర్.గోవిందరెడ్డి బదిలీ :** ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.గోవిందరెడ్డి బదిలీ చేసి కొత్త ఇన్‌స్పెక్టర్‌గా శ్రవణ్‌కుమార్ నియమిస్తున్నట్లు రాచకొండ సిపి డిఎస్ చౌహాన్ ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం కొత్త సిఐ శ్రవణ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌స్పెక్టర్ గోవిందరెడ్డిని ఎల్‌బినగర్ సిసిఎస్ ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు. రెండేళ్లపాటు ఉప్పల్‌లో సేవలందించిన గోవింద్‌రెడ్డి వివాదరహితుడిగా నిలిచారు. వినాయకచవితి, మిలాద్‌ఉన్‌నబీ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించి ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు పొందారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన : అనురాధ



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ అనురాధ తదితరులు

**తుర్కయాంజాల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ వైస్‌చైర్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభివృద్ధిపనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రామిరెడ్డి హాజరై ఇంజాపూర్ 24వవార్డులో ఆపిల్అవెన్యూ కాలనీ, శ్రీరంగాపురం కాలనీ, సాయినాథ్ కాలనీ, బాలాజీ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, మిదాని కాలనీలలో సుమారు రూ.65 లక్షల రూపాయల అభివృద్ధి పనులు ప్రారంభించి, ప్రకృతి వనానికి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొక్క వంశీధర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మహమ్మద్ గౌస్‌పాషా, చిన్నారెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కోహెడ పరిధిలో...** చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధరామిరెడ్డి, వైస్‌చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్‌గౌడ్ సహకారాలతో కోహెడ పరిధిలోని 2వ వార్డు ఎస్సీ కాలనీ, వీర హనుమాన్ వాసులు, ఎల్లమ్మబస్తీ, సీసీరోడ్, వాటర్ లైన్, అండర్ డ్రైనేజీ పనులకు కౌన్సిలర్ ధన్‌రాజ్ శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో చంద్రపాల్‌రెడ్డి, యాదిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రంగయ్య, నరసింహ, మహిళలు కాలనీవాసులు పాల్గొన్నారు.

**ఎస్ఎస్ అరుంధతి కాలనీలో...** ఎస్ఎస్అరుంధతికాలనీలో రూ. 18లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, మిషన్ భగీరథ పైపులైన్ పనులను కౌన్సిలర్ మర్రి మాధవి మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సహకారంతో కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తూ సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహారెడ్డి, మోహన్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, జగన్‌రెడ్డి, దామోదర్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును వెంటనే విడుదల చేయాలి



క్రాంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విజయ్‌రాఠి తదితరులు

**మలక్‌పేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడును వెంటనే వెంటనే విడుదల చేయాలని మలక్‌పేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి విజయ్‌రాఠి పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ నారా లోకేష్ పిలుపుమేరకు శనివారం రాత్రి మలక్‌పేటలో కాంతితో క్రాంతి కార్యక్రమాన్ని నిర్వహించి కొవొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌రాఠి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి చంద్రబాబు ఎంతో కృషి చేసానరని, బాబు జైలునుంచి వచ్చేవరకు ఉద్యమాలు ఆగవని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌గౌడ్, బాబా, పాండురంగం, రాహుల్‌గాంధి, సురేష్, విజయ్‌జైన్, రమేష్‌కుమార్ పాల్గొన్నారు.

## రక్తదానం చేయడానికి యువత ముందుండాలి : ప్రిన్సిపల్ దిలీప్‌రెడ్డి



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్ దిలీప్‌రెడ్డి

**మలక్‌పేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** రక్తదానం చేయడానికి యువత ముందుండాలని దిల్‌సుక్‌నగర్ శ్రీ సాయి డిగ్రీ, పిజి కళాశాల ప్రిన్సిపల్ దిలీప్‌రెడ్డి పేర్కొన్నారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సిటీ సర్కిల్ జూబ్లీ హిల్స్ సహకారంతో కళాశాలలో నిర్వహించిన రక్తదానశిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్ల రక్తదానం గొప్పదని రక్తదానం చేయడంతో విలువైన ప్రాణాలను కాపాడినవారమవుతున్నారు. ఈ సందర్భంగా తమ కళాశాలకు చెందిన అధ్యాపకులు, అధిక సంఖ్యలో విద్యార్థులు రక్తదానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసాచార్యులు, అధ్యాపకులు శేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, శోభారాణి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వందల కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి సబితాఇంద్రారెడ్డి



నూతన భవనాన్ని ప్రారంభించి పాలకవర్గంతో గ్రూప్ ఫోటో దిగిన మంత్రి

**సరూర్‌నగర్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల సమయం దగ్గర పడుతుండడంతో మహేశ్వరం నియోజకవర్గంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల జాతర జరుగుతోంది. ఎన్నికల షెడ్యూల్ రెండు మూడు రోజుల్లో ఎన్నికల సంఘం ప్రకటించే అవకాశం ఉండడంతో నియోజకవర్గంలో అభివృద్ధి పనుల సందడి కనిపిస్తోంది. ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యంవహిస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గత కొన్నిరోజులుగా నియోజకవర్గ వ్యాప్తంగా కొన్ని వందల కోట్ల రూపాయల విలువచేసే అభివృద్ధిపనులకు శ్రీకారం చుట్టడం విశేషం. ముఖ్యంగా రూ. 9.02 కోట్లతో నిర్మించిన బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ నూతనభవనాన్ని మేయర్ చిగిరింత పారిజాతనర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కమీషనర్ బడుగు సుమన్‌రావు, కార్పొరేటర్లతో కలిసి మంత్రి ప్రారంభించారు. అదే విధంగా కార్పొరేషన్ బిల్డింగ్ సమీపంలోనే రూ.4.50 కోట్లతో నిర్మించిన ప్రజా భవన్‌కు కూడా ఆమె ప్రారంభోత్సవం చేశారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సైతం మేయర్ ముదావత దుర్గదీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కమీషనర్ వాణిరెడ్డి, కార్పొరేటర్లతో కలిసి మీర్‌పేట్ మంత్రాల చెరువు వద్ద రూ.60 లక్షలతో నిర్మించి వీధి వ్యాపారుల వ్యాపార సముదాయాన్ని మంత్రి ప్రారంభించారు.

## డివిజన్లలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మైనంపల్లి తదితరులు

**మల్కాజ్‌గిరి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** గౌతమ్‌నగర్ డివిజన్‌లోని మానస గోల్డ్ బ్యాంకెట్ హాల్‌లో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో అదే విధంగా ఓల్డ్ మల్కాజ్‌గిరి రాంమందిర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు విచ్చేసి కార్యకర్తలకు మద్దతు తెలిపారు. అనంతరం బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి సుమారు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, జీవన్ రెడ్డి, ఫరీద్, డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్, బీకే.శ్రీనివాస్, నాగరాజు, జిఎన్‌వి సతిష్ కుమార్, పిట్ల శ్రీనివాస్, సిరిగిరి నర్సింగ్ రావు, మహేందర్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు జీడీ సంపత్ గౌడ్, పోల్కం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం




అవార్డులను అందజేస్తున్న మేయర్ చిగిరింత పారిజాత తదితరులు

**సరూర్‌నగర్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్‌లోని ది మాస్టర్ మైండ్స్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం రంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసిన 300మందికి పురస్కారాలు అందజేశారు. స్థానిక న్యూ మాస్టర్‌మైండ్స్ జూనియర్ కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, ప్రముఖ విద్యావేత్త జి.వేణుగోపాల్‌రెడ్డిలు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, కాలేజీ ఛైర్మన్ డాక్టర్ జగన్మోహన్‌రావు, కార్యదర్శి డాక్టర్ రామావత్ పాండు, డైరెక్టర్లు నాగేంద్ర, లక్‌పతి, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్‌రెడ్డి, నవనీత, లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

## వనస్థలిపురం నివాసుల సంఘానికి త్వరలో ఎన్నికలు జరిపిస్తాం : సంఘం సభ్యులు

**వనస్థలిపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘానికి ఎన్నికలు జరుపకుండా గత కొన్ని సంవత్సరాలుగా పదవులలో ఉంటున్నారని, త్వరలో ఎన్నికలు జరిపిస్తామని వనస్థలిపురం ఫేజ్ 1,2 సంక్షేమ సంఘం సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సభ్యులు ఉప్ప వెంకటేశం, గడ్డం మల్లేష్‌గౌడ్, సాయికర్‌రెడ్డి, సాయికుమార్, పాండురంగారెడ్డి మాట్లాడుతూ జరిపిస్తామని సంఘం సభ్యులు గత కొన్నేళ్లుగా ఎన్నికలు జరుపకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. సంఘం అధ్యక్షులు జగదీష్‌కుమార్‌గుప్త, కార్యదర్శి సంజయ్‌కుమార్, మిట్టా రామ్మోహన్, కల్వ బాలరాజ్‌గుప్త, భాస్కర్ తదితరులు తమంతట తామే ఎన్నుకోబడి పదవులలో ఉన్నారని ఆరోపించారు. ఎన్నికలు జరపుకుండా అడ్‌హక్ కమిటీని ఏర్పాటు చేసుకుని కాలపరిమితి ముగిసిన ఎన్నికలు జరిపించకుండా పదవులలో ఉండడం ఎంతవరకు సమంజసమన్నారు. 3 సంఘాల సభ్యులమైన మేము ఈ సమావేశం ఏర్పాటు చేసుకున్నామని త్వరలో ఎన్నికలు జరిపిస్తామన్నారు. ఈ సమావేశంలో సత్యనారాయణ, ఇంద్రసేనారెడ్డి, అనిల్, కాటం క్రాంతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలకు విశేష స్పందన : మర్రి

**నేరెడ్‌మెట్, అక్టోబరు 8 ప్రభాతవార్త:** మర్రి రాజశేఖర్‌రెడ్డి ఫౌండేషన్, అరుంధతి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని మల్కాజిగిరి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మల్కాజిగిరి(అంబేద్కర్ భవన్)140 డివిజన్, గౌతంనగర్ (ఐఎన్ నగర్) 141 డివిజన్లలో మర్రి రాజశేఖర్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా మర్రి అరుంధతి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో సుమారు 1000 మందికి పైగా వినియోగించుకున్నారని తెలిపారు. ఎలాంటి వైద్య సహకారం కావాలన్న అరుంధతీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత సేవలు అందించడానికి మీకు అందుబాటులో ఉంటానని ప్రజలకు తెలియచేశారు. ఈ శిబిరాలలో గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునీతారాము యాదవ్, నాయకులు జగదీష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్‌లో మేరా దేశ్.. మేరా మట్టి కార్యక్రమం

**సరూర్‌నగర్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బాలాపూర్ బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మేరే దేశ్, మేరా మట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర బిజెపి కార్యవర్గసభ్యుడు, మాజీ సింగిల్ వ విండో ఛైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమం సందర్భంగా స్థానిక హనుమాన్ దేవాలయం నుండి బొడ్రాయి వరకు ఊరేగింపు నిర్వహించి మట్టిని సేకరించారు. ఈ సందర్భంగా శంకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోడీ పిలుపుమేరకు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా దేశంలోని వివిధ ప్రాంతాల మట్టిని సేకరించి ఢిల్లీలో దేశం కోసం త్యాగం చేసిన అమర వీరుల స్మృతి వనం నిర్మించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జోరల ప్రభాకర్, మహేందర్‌రెడ్డి, రామిడి శేఖర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, సంపత్‌రెడ్డి, అరవింద్, శ్రీశైలం, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి దేవాలయంలో మంత్రి ప్రత్యేక పూజలు



దేవాలయం వద్ద మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**సైదాబాద్, అక్టోబరు 8 ప్రభాతవార్త:** కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి దేవాలయంలో మ ంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు మంత్రికి ఆలయఅర్చకులు, సిబ్బంది, పాలక మండలి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పాలక మండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, బసిగూడె ం జంగారెడ్డి, చీర తిరుమలేష్, అంజిరెడ్డి, మేక సురేందర్‌రెడ్డి, గండికోట శ్రీనాథ్, సామ సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరి బిఆర్ఎస్‌లో అసమ్మతి సెగ



సమావేశంలో మాట్లాడుతున్న సాయికుమార్ తదితరులు

**నేరెడ్‌మెట్, అక్టోబరు 8 ప్రభాతవార్త:** మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఆవిర్భావంనుంచి జెండాలుమోసిన ఉద్యమకారులకు పార్టీ మొండి చేయి చూపిస్తుందని ఉద్యమకారుడు సాయికుమార్ విమర్శించారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ఆవిర్భావంనుంచి ఎన్నోఒడిదుడుకులు ఎదుర్కొని పని చేసిన తమను విస్మరించి ఇతర ప్రాంతాల నుంచి వచ్చినవారికి, ఉద్యమానికి వ్యతిరేకంగా పనిచేసిన ఇతర పార్టీల నాయకులకు టికెట్లివ్వడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇటీవల డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, అప్పటి ఎమ్మెల్యే కనకారెడ్డితోపాటు ఇన్చార్జిగా వ్యవహరించిన పుట్ట మధుల సమక్షంలో తగిన నామినేటెడ్ పదవి ఇస్తామని చెప్పి ఇచ్చిన హామీలు నేటికీ నెరవేర్చలేదని విమర్శించారు. ఇప్పటికైనా తనను అధిష్టానం గుర్తించి తమ క్యాడర్‌కు తగిన న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో బూడిద నర్సింగ్ గౌడ్, శ్రవణ్‌గౌడ్, రమేష్, మురళి, రామ్‌రెడ్డి, నందకిషోర్, రాజశేఖర్, చంద్రమౌళి, శ్రావణి, చందనా లలిత, లక్ష్మీ, నవీన్ పాల్గొన్నారు.

## తెలంగాణాను అప్పుల రాష్ట్రంగా మార్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం : మల్‌రెడ్డి రంగారెడ్డి

**హయత్‌నగర్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం పోయిందని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను గడపగడపకు తీసుకెళ్లడంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు పూర్తిగా అవినీతిలో కూరుకుపోయారని, ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, మోసపూరిత పథకాలతో ప్రజలను మభ్య పెడుతున్నారని ఆరోపించారు. ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు., పార్టీ నాయకులు, కార్యకర్తలు 2 నెలల పాటు కష్టించి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిటీ అధ్యకుడు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి, టీపీపీసీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్‌రెడ్డి, ఈసీ శేఖర్‌గౌడ్, చామ సంపూర్ణవిజయశేఖర్‌రెడ్డి, పసుల రాజేందర్, పండుగల జయశ్రీరాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేకనే అసత్య ఆరోపణలు : కార్పొరేటర్ శాంతి శేఖర్



రూ.లక్షను కాలనీవాసులకు అందజేస్తున్న కార్పొరేటర్ శాంతిశేఖర్

**నాచారం, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఒర్వలేకనే తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం రాఘవేంద్రనగర్ పోచమ్మ టెంపుల్‌ఆవరణలో బీఆర్ఎస్ నాయకులు, స్థానికులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిజేపీకి చెందిన కాంట్రాక్టరే ఇక్కడ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరిగి నెలలు గడుస్తున్నా పనులను ప్రారంభించడంలేదన్నారు. కమీషన్లకోసం పనులు ఆపి తమపై అసత్య ఆరోపణలు చేయడం విడ్డురంగా ఉందన్నారు. ఇదికాకుండా కమీషన్లకోసం పనులను ఆపారని చేస్తున్న ఆరోపణలను నిరూపించాలని బిజేపీ వారికి రూ. లక్షను టేబుల్‌పై పెట్టి సవాల్ విసిరారు. అన్నపూర్ణకాలనీలో రూ.77లక్షల వ్యయంతో రోడ్డు, పైపులైన్ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయం చేయాలని అభివృద్ధి పనులు చేస్తున్నప్పుడు చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల ముత్యంరెడ్డి, డివిజన్ ప్రధానకార్యదర్శి కురపాక అంజి, విఠల్‌యాదవ్, దాసరి కర్ణ, ప్రీతిరెడ్డి, రామకృష్ణ, రామచందర్, భూపాల్ రెడ్డి, యాదగిరి, నరసింహ్మా, బొడ్డు శివ, శివకుమార్, లడ్డు, శివ, అశోక్, భూపతి, గణేష్, కట్టబుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, రాజబాబు, యాదగిరితో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

## నాగోల్ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** నాగోల్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో సుమారు రూ.1.70కోటి వ్యయంతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేంద్రనాథ్ ఆదివారం శంకుస్థాపన చేశారు. రూ.27లక్షలతో బాలాజీనగర్ కమ్యూనిటీ హాల్, రూ.43 లక్షలతో చాణిక్యపురి కమ్యూనిటీ హాల్, రూ.14 లక్షలతో అరుణోదయకాలనీలో 300సేవరేజ్ లైన్స్, సాయిసుప్రభాత్, ఆప్కో కాలనీ, ఇంద్రప్రస్థ కాలనీ, గ్రీన్‌ఫీల్డ్స్ కాలనీ, ఎల్లమ్మ టెంపుల్ లైన్ యుజిడి లైన్ పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీతప్రశాంత్‌గౌడ్, అనంతుల రాజారెడ్డి, చిరంజీవి, వస్పారి మల్లేష్, పద్మారెడ్డి, రావుల శ్రీనివాస్, పాల్గొన్నారు.

## రజకుల సంక్షేమానికి కృషి : బండారి లక్ష్మారెడ్డి

**రామంతాపూర్, అక్టోబరు 8 ప్రభాతవార్త :** రజకుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం రామంతాపూర్‌లో రజక సంఘం కమ్యూనిటి హాల్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రజకుల విజ్ఞప్తి మేరకు చిన్న చెరువు వద్ద చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేస్తామని, ప్రత్యేకంగా బోర్ వేయిస్తామన్నారు. ప్రస్తుతం ఉన్న కమ్యూనిటిహాల్‌పై మరో అంతస్తు నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. రజకులకు ప్రభుత్వంనుంచి అన్ని విధాలుగా చేయూత అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నేతలు గంధం నాగేశ్వర్‌రావు, పి.శ్రీకాంత్‌గౌడ్, రజక సంఘం అధ్యక్షుడు బొడ్డుపల్లి లింగమయ్య, దానయ్య, రజక సంఘం నేతలు పాల్గొన్నారు.

## లారీల అడ్డా తొలగింపుతో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి కాలనీల సభ్యుల కృతజ్ఞతలు




ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని సన్మానిస్తున్న కాలనీల అసోసియేషన్ల సభ్యులు

**వనస్థలిపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** లారీల అడ్డా తొలగింపుతో హైకోర్టు కాలనీలో వనస్థలిపురం తూర్పు 22 కాలనీల అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన సన్మాన సభకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అసోసియేషన్ల సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ లారీల అడ్డా విషయంలో గత 15 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న 22 కాలనీల ప్రజలకు విముక్తి కలిగిస్తూ లారీల అడ్డాను పక్కనే ఉన్న 12 ఏకరాల ప్రభుత్వ స్థలంలోకి మార్చి ప్రజలకు, లారీ అసోసియేషన్ సభ్యులకు పరిష్కారం చూపిన నాయకుడు సుధీర్‌రెడ్డి అని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అబివృద్దే తన లక్ష్యమని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క వాగ్దానం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో మెట్రో రైలును హాయత్ నగర్‌వరకు తీసుకురావడానికి నా వంతు కృషి చేస్తానన్నారు. ఎన్నో యేళ్లుగా రిజిస్ట్రేషన్ సమస్యలు ఎదుర్కొంటున్న వారికి 118 జీ.ఓ.తెచ్చి వారికి ఊరట కలిగించామన్నారు. నియోజకవర్గన్నీ ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలంతా చర్చించి తనను మరోసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సామ తిరుమలరెడ్డి, కొప్పుల విఠల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్, జక్కిడి మల్లారెడ్డి, భాస్కర్ సాగర్, ఈస్టర్న్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దీపావళి శ్రవణ్ కుమార్, సభ్యులు, కాలనీల అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ అభివృద్ధిపై ప్రత్యేక చొరవ : మంత్రి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి సబిత, కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** సిఎం కేసీఆర్ నేతృత్వంలో మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో గ్రేటర్ హైదరాబాద్ నగరం విశ్వనగరంగా మారుతుందని మంత్రి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆర్‌కెపురం డివిజన్ ఎన్‌టనగర్ ఫేస్1లో రూ.73లక్షలతో వాటర్ పైపులైన్, దర్గా దగ్గర రూ.78 లక్షలతో వాటర్‌లైన్, ఫేస్3 బూడిదగడ్డ దగ్గర రూ.78 లక్షలతో వాటర్ పైపులైన్, జనప్రియ గార్డెన్స్ నుండి హరిపురి కాలనీ పార్క్ వరకు రూ.46 లక్షలతో రోడ్డు, జనప్రియ గార్డెన్స్ కమ్యూనిటీ హాల్‌లో పబ్లిక్ రీడింగ్ గది పనులను ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్‌రెడ్డితో కలిసి శనివారం రాత్రి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలో పెరగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రత్యేక విజన్‌తో గ్రేటర్‌తోపాటు శివారు మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల అభివృద్ధికి ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, ఎస్‌కె.మహమ్మద్ పాల్గొన్నారు.

## మోడీ చిత్రపటానికి నేతల పాలాభిషేకం




మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న శ్రీరాములుయాదవ్, రాధాధీరజ్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** ఆర్కేపురం హనుమాన్ దేవాలయంలో ఆదివారం డివిజన్ బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పెండింగ్‌లో ఉన్న కృష్ణానది జలాల నీటి పంపకాల విషయంలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల మధ్య గొడవలకు పరిష్కారం చూపుతూ కృష్ణా ట్రిబయునల్ బోర్డు ఏర్పాటు, నిజామాబాద్ జిల్లాలో పసుపుబోర్డు ఏర్పాటు, మేరీమట్టి మీరాదేశ్, దేశంలోని ప్రతిపౌరుని ఇంటి నుండి పిడికెడు మట్టి సేకరించి అమర వీరులను స్మరించుకొనుటకై స్వాతంత్ర సమరయోధుల స్తూపం ఏర్పాటు చేసిన ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బిజెపి మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములుయాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధీరజ్‌రెడ్డి, ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్‌రెడ్డి, ముంత రాములుయాదవ్, కందుకూరి సుదర్శన్, వెంకట్‌రెడ్డి, కరుణ, సుమ, షకీరా పాల్గొన్నారు.

## మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న ప్రదర్శనలు

**ఉప్పల్, అక్టోబరు 8 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం శ్రీవారి పాదాలు భరత నాట్యం డాన్స్ అకాడమీ గురువు డాక్టర్ రమాదేవి శిష్య బృందం ఆధ్వర్యంలో భరత నాట్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్పాంజలి, మైసూర్ జతి సుబ్రహ్మణ్య కౌతం, బ్రహ్మకడిగిన పాదం, రామ కీర్తనం, గణేశా పంచరత్న, కావడి చిందు, మల్లరి, జతిస్వరం, కలింగ, నర్తన తిల్లాన, మాదవ శతకం, తదితర అంశాలను కళాకారులు అనేక, శ్రీనిధి, ధన్విక, మహీర, చార్మిక, తానిషా, రసజ్ఞ, వర్షిణి తదితరులు ప్రదర్శించారు. ఆదివారం సెలవు దినం కావడంతో సందర్శకుల నుంచి మంచి స్పందన ఉందని నిర్వహకులు తెలిపారు.

## పేదల పెన్నిధి బిఎల్‌ఆర్‌ను గెలిపిస్తాం : తాజుద్దీన్



బిఎల్‌ఆర్ మద్దతు సభలో ఆయనను అభినందిస్తున్న తాజుద్దీన్ తదితరులు

**కుషాయిగూడ, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** పేద పెన్నిధి ఉప్పల్ బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని మైనార్టీల మద్దతుతో గెలిపిస్తామని ఈద్గా కమిటీ ప్రధాన కార్యదర్శి తాజుద్దీన్ పేర్కొన్నారు. కాప్రా ఈద్గాలో కమిటీ అధ్యక్షులు బద్రుద్దీన్, తాజుద్దీన్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బండారి లక్ష్మారెడ్డి విజయానికి మద్దతు ఆత్మీయ సమ్మేళన సభలో ఆయన మాట్లాడుతూ లక్ష్మారెడ్డి లాంటి ప్రజల పక్షపాతి విజయంకోసం మైనార్టీలంతా పూర్తి మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపిస్తామని వేలాదిమంది మైనార్టీల సమక్షంలో వాగ్దానం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి తనకు మద్దతు పలికిన మైనార్టీల సంక్షేమంకోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈద్గా అధ్యక్షులు బద్రుద్దీన్, షకీల్, మల్లేష్ వంశరాజ్ తదితరులు పాల్గొన్నారు.